शिक्षा मंत्रालय
MINISTRY OF
**EDUCATION**

सत्यमेव जयते

कौशल विकास और उद्यमशीलता मंत्रालय
Ministry of **Skill Development**
**And Entrepreneurship**

# సాంకేతికత - భారతీయ భాషా సదస్సు

## సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 1 వరకు

**వేదిక : డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్, జనపథ్, న్యూఢిల్లీ**

https://technology-bharatiyabhasha.aicte-india.org/

### సాంకేతికత - భారతీయ భాషా సదస్సు గురించి



సాంకేతికత - భారతీయ భాషా సదస్సు మూడు కీలక అంశాలను చర్చిస్తుంది.భారతీయ భాషలకు సాంకేతికత, భారతీయ భాషలలో సాంకేతికత, భారతీయ భాషల ద్వారా సాంకేతికత, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ (సిఐఐఎల్) మైసూరు వారు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి), ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ), నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ (ఎన్ఇటిఎఫ్), భారతీయ భాషా సమితి (బిబిఎస్), నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్ సిఇఆర్టి), నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎన్ సివిఇటి), నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్ సిటిఇ) ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్, జనపథ్, న్యూఢిల్లీ లో సెప్టెంబరు30 నుండి అక్టోబరు 1, 2023 వరకు జరిగే ఈ సదస్సు భాగస్వాములందరినీ ఒకేవేదిక పైకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకొంది. జాతీయ విద్యా విధానం-2020 లక్ష్యాలను సాధించే మార్గాలపై ఉద్దేశపూర్వకంగా భారతీయ భాషల వినియోగానికి సంబంధించిన అన్ని సీమ(డొమైన్)లలో సాంకేతికతను ఉపయోగించటం పై చర్చలు జరుగుతాయి.

న్యూఢిల్లీలో జరిగే ఈ రెండు రోజుల సదస్సులో దాదాపుగా 1000 మంది ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వాలని భావిస్తోంది. ఈ కార్యక్రమంలో (పత్ర)సమర్పణలు, ప్యానెల్ చర్చలు, ప్రదర్శనలు అనుసంధాన(నెట్‌వర్కింగ్) అవకాశాలు ఉంటాయి. సాంకేతిక నిపుణులు భారతీయ భాషలకు సాంకేతికత, భారతీయ భాషలలో సాంకేతికత, భారతీయ భాషల ద్వారా సాంకేతికత, ఏఐ AI (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), ఎమ్ఎల్ ML (మెషిన్ లెర్నింగ్) పరిశోధకులు, ఎడు-టెక్ కంపెనీలు, ప్రారంభసంస్థలు, వినియోగదారులు, సాంకేతిక పరిజ్ఞాన విధాన రూపకర్తలు, సాంకేతిక నిపుణులు, సంస్థలు సదస్సులో పాల్గొంటారు. ఇది హాజరైనవారి మధ్య ఆలోచనల మార్పిడి సహకారాన్ని సులభతరం చేస్తుంది. ఇంకా భారతదేశంలోనూ, ప్రపంచంలో భాషా సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణల పురోగతిని ప్రోత్సహిస్తుంది.

## సదస్సు ప్రధానాంశం

ఎన్ఈపి - 2020 విద్యా అవకాశాలకు ప్రాప్యతను మెరుగుపరచడానికి, చేర్పును వైవిధ్యాన్ని సంబోంధిచటం, ప్రాప్యతను మెరుగుపరచడం, నాణ్యత, సమానత్వం, భరించగల స్థోమత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడానికి గొప్ప ప్రాధాన్యతనిస్తుంది.

సదస్సు ప్రస్తుత భాషా ప్రతిబింబ వ్యవస్థ నుండి భారతీయ భాషా ప్రతిబింబ వ్యవస్థకు సాఫీగా మారడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది.

భాష- సాంకేతికతకు సంబంధించినంతవరకు, మూడు ప్రధాన అంశాలు నొక్కిచెప్పడం జరిగింది.

- భారతీయ భాషల**కు** సాంకేతికత
- భారతీయ భాషల**లో** సాంకేతికత
- భారతీయ భాషల **ద్వారా** సాంకేతికత

## భారతీయ భాషలకు సాంకేతికత

ఈ ప్రధానాంశ భాగం భారతీయ భాషలకు సాంకేతికత అనే దానిమీద దృష్టినిలిపి బోధన, పరీక్షణం, శిక్షణ, అనువాద రంగాలలో ఉపయోగించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. బోధన అనే దానిలో భారతీయ భాషలను ఆన్లైన్ - ఆఫ్లైన్ పద్ధతుల్లో అభ్యసించడం, బోధించడం, అభ్యసన- బోధనసామగ్రి అభివృద్ధి, బోధనాశాస్త్రం మొదలైనవి ఉంటాయి. పరీక్షణంలో భారతీయ భాషలలో వివిధ స్థాయిల భాషా నైపుణ్యాన్ని వెలికితీ సేందుకు పరీక్షణ పద్ధతులు, పరీక్షలు ఉంటాయి. శిక్షణ అనేది సేవకుముందు, సేవలో చేరినతర్వాత, భాషా, విషయ(సబ్జెక్ట్) ఉపాధ్యాయులను, పండితశిక్షణాదారులను, భారతీయ భాషలలో పాఠ్యపుస్తకాల రచయితలను, సాంకేతికతను ఉపయోగించి భాషా మూల్యాంకనం, మూల్యాంకనంలో నిమగ్నమైన పరీక్షకుల, నిపుణుల శిక్షణని సూచిస్తుంది.

అనువాదం భారతీయ భాషల కోసం భాషా అనువాద సాధనాలను అభివృద్ధి చేయడం, ఉన్నతి కలిగించటం అంతేకాకుండా భారతీయ భాషలలో శిక్షణ పొందిన అనువాదకుల విస్తృత సమూహాన్ని సృష్టించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది అనువాద సాంకేతికత అవసరాన్ని అంచనా వేస్తుంది. సాంకేతికతను ఉపయోగించి భారతీయ భాషలలో డిజిటల్ అనువాద కరదీపికలు(మాన్యువల్స్), మాడ్యూల్స్ వంటివి అభివృద్ధి చేయడం జరుగుతుంది.

## భారతీయ భాషలలో సాంకేతికత



భారతీయ భాషలలో సాంకేతికత అనేది భారతీయ భాషలలో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ సాధనాలను అభివృద్ధి చేయడంలో దేశం ఇంకా భారీ విప్లవాన్ని తీసుకురావలసినవున్న ఒక రంగం. దీని అర్థం భారతీయ భాషలలో భారతీయ ఆపరేటింగ్ సిస్టమ్స్ (ఒఎస్), మెషిన్ లెర్నింగ్ (ఎమ్ఎల్) ల సృష్టి, కోడ్, ప్రోగ్రామ్లను రాయడంలో భారతీయ భాషలను ఉపయోగించడం, సార్వత్రిక ఆమోదం కోసం భారతీయ భాషల సాంకేతిక ఉపయోగం కోసం ప్రధాన ప్రమాణాలను అభివృద్ధి చేయడం, బహుళ-పొరలను అభివృద్ధి చేయడం. భారతీయ భాషలలో ఇప్పటికే ఉన్న ఒఎస్ భారతీయ భాషలకు వెబ్ ప్రమాణీకరణ, భారతీయ భాషల్లో మొబైల్ యాప్‌లు, సాంకేతికతను అభివృద్ధి చేయడం, ఏఆర్ (ఆగ్మెంటెడ్ రియాలిటీ) ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయడం, భారతీయ భాషలను ఏఆర్/ వి ఆర్ (వర్చువల్ రియాలిటీ)/ఎమ్ వి ఆర్ (మిక్స్డ్ వర్చువల్ రియాలిటీ)/సిమ్యులేషన్/డిజిటల్ ట్వినింగ్ మొదలైనవి అనుసంధానించడం. భారతీయ భాషలలో సాంకేతికతను నిరంతరం అభివృద్ధి చేయడం, దానిని ప్రధాన స్రవంతి చేయడం ద్వారా వనరులను కేటాయించడం, స్థానికీకరించడం ద్వారా ఈ రంగంలోని భాగస్వాములందరినీ ఏకతాటిపైకి తీసుకురావడంపై ప్రధానంగా దృష్టిపెడుతుంది.

## భారతీయ భాషల ద్వారా సాంకేతికత

ఎన్ఇపి 2020 ఊహించినట్లుగా, భారతీయ భాషల మాధ్యమం ద్వారా ఇంజనీరింగ్, వైద్య, న్యాయ, ఇంకా ఇతర వృత్తిపరమైన కోర్సులతో సహా అన్ని సాంకేతిక విద్యలను అందించడం, విషయాంశం(కంటెంట్), పద్ధతి (మెథడాలజీ) అభివృద్ధి, వనరులను అందుబాటులో ఉంచడం, డిజిటల్ పాఠ్యపుస్తకాలు, అభ్యసన-బోధన సామగ్రి, నిఘంటువులు వంటివి, భారతీయ భాషలలో పదకోశం, అంచనా(మదింపు), మూల్యాంకనం, పాఠశాలలు, వృత్తి విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, వృత్తిపరమైన విద్యాసంస్థలు (ఐటిఐలు, ఎన్ ఐటిలు, ఐఐటిలు, ఐఐఎమ్ లు, ఐఐఎస్ఇఆర్ లు మొదలైన వాటిలో భారతీయ భాషల మాధ్యమం ద్వారా సాంకేతిక విద్యతో పాటు నైపుణ్య కోర్సులను అందించడం,భారతీయ భాషలను ఉపయోగించడంపై ముద్రణ, సామాజిక మాధ్యమం కోసం మార్గదర్శకాలు, ప్రమాణాలను సిద్ధం చేయడం వంటివి దీనిలో కీలకమైన అంశాలు.

## సదస్సు కేంద్రీకరించే ప్రధానరంగాలు

- సాంకేతికత సహాయంతో భారతీయ భాషల ద్వారా విద్యను అందించే మార్గాలను అన్వేషించడం.
- అన్ని భారతీయ భాషలకు భారతీయ భాషా సాంకేతిక సాధనాలకు అవసరమయ్యే ప్రాధాన్య రంగాలను గుర్తించడం.
- భారతీయ భాషలలో బోధన, శిక్షణ, పరీక్షణం, విద్యా విషయాలను అనువదించడంలో సాంకేతికత ఏకీకరణ.
- భారతీయ భాషా సీమల్లో ఇటీవలి సాంకేతికపరమైన అభివృద్ధిని ప్రదర్శించటం. ఇంకా ఇతరవాటితోకలిపి ఇందులో భారతీయ సంకేత భాష, బ్రెయిలీ కోసం సాంకేతికత అభివృద్ధి కూడా ఉంటాయి.
- సాంకేతికపరమైన జోక్యాల ద్వారా అన్ని పబ్లిక్, ప్రైవేట్ సీమల్లోలో భారతీయ భాషల ఉన్నతి.
- భారతీయ భాషలకు-లో- ద్వారా సాంకేతికత అభివృద్ధి ప్రస్తుత స్థితిని సవాళ్లను అర్థం చేసుకోవడం.
- భారతీయ భాషలకు-లో- ద్వారా సాంకేతికత కోసం భవిష్యత్తు దిశకు సాధ్యాసాధ్యాలు.

## ఊహిస్తున్న ఫలితం

ఈ సదస్సు భారతీయ భాషలకు-లో- ద్వారా సాంకేతికతను అభివృద్ధి చేయడం,దానిని ఉపయోగించడం పైన ఒక మార్గసూచిక పత్రంతో వస్తుంది.

## పాల్గొంటున్నవారు

విద్యావేత్తలు, పరిశ్రమల ప్రముఖులు, భాషా నిపుణులు, భాషావేత్తలు, విద్యా-సాంకేతికత/ప్రారంభ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భాషా సాంకేతిక పరిశోధకులు & వృద్ధికారులు, విధాన, నిర్ణయాధికారులను ఈ సదస్సులో పాల్గొనవలసిందిగా ఆహ్వానం

## నమోదు ప్రక్రియ

**ఇక్కడ నమోదు చేసుకోండి:** https://technology-bharatiyabhasha.aicte-india.org/

సదస్సులో పాల్గొనేవారిని పరిమిత సంఖ్యలో ఆహ్వానించడం జరుగుతుంది


**సంప్రదింపు వివరాలు:**

**ఆచార్య. శైలేంద్ర మోహన్**

**సంచాలకులు**

**సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్**

మానసగంగోత్రి, హున్సూర్ రోడ్

మైసూరు-570006, కర్ణాటక, భారతదేశం

**ఫోన్ నంబర్:** +91 821 2345000, +91 821 2345006

**ఫ్యాక్స్ నెం:** +91 821 2515032

**ఇమెయిల్:** director-ciil@gov.in


